జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

గురువారం, మే 16, 2024 పేజీలు : 4



## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 15, (ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కూర్చొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి, రుద్రంగి, కోనరావు పేట, కథలాపూర్, మేడిపల్లి భీమారం, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండల పరిధిలో మిగతా 2లో..



## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం..

- రైతులకు నష్టం జరిగితే సహించేది లేదు..
- డీలర్లు నిబంధనలు పాటించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లాలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన మిగతా 2లో..

## ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

- జూన్ 15 వ తేదీలోగా గుడి చెరువు పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వేములవాడ గుడి అభివృద్ధి, పార్క్ పనుల పరిశీలన


2లో..

## వైన్స్ షాప్‌లో బీర్లు టైట్..
# మద్యం ప్రియుల ఫైట్

### చిల్లవ్వాలనే ఆశకు "చిల్లు"

- బ్రూవరీలకు 2వేల కోట్ల బకాయి కారణమా ?
- డిమాండ్ కి సరిపడా సప్లయ్ లేదు
- రోజుకు 20లక్షల బీర్లు అమ్మకాలు
- మూడో షిఫ్ తయారీకి క్లియరెన్స్ ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం
- తయారీ కేంద్రాల్లో నీటి కొరత

జమ్మికుంట, మే15( ప్రజా జ్యోతి ) : భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో తెలంగాణలో నీటి కొరత తీవ్రంగా ఉంది. బీర్ల తీయారీపై కూడా నీటి కొరత ప్రభావం చూపుతోంది. బీర్ల అమ్మకాలు, ఉత్పాదనపై పెను ప్రభావం కనిపిస్తున్నాయి... హైదరాబాద్‌లోని బీర్ల తయారీ కంపెనీలకు రోజుకు 44 లక్షల లీటర్ల నీళ్ల వినియోగం ఉంటుంది. అయితే డిమాండ్‌కు అనుగుణంగా బీర్లను బ్రూవరీలు సప్లై చేయలేని పరిస్థితి.గతంలో కూడా 1999 తర్వాత తొలిసారిగా బీర్ల తయారీపై ఎఫెక్ట్ పడింది. బీర్ల కొరతతో రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. సింగూరు, మంజీరా జలాశయాల నుంచి 44 లక్షల లీటర్లు నీరు ఆయా బ్రూవరీలకు అవసరం ఉంటుంది. ప్రజల దాహార్తి తీర్చే బీర్లు దొరకడం లేదు.. జిల్లా కేంద్రంలో, మండల కేంద్రంలో వైన్స్ , బార్ అండ్ రెస్టారెంట్లలో కింగ్ ఫిషర్ లైట్ బీర్లు దొరకడం లేదని మద్యం మిగతా 2లో..




## మేత భూమి మింగేశారు

### పశువుల మేత కోసం పెంచుకున్న భూమి ఆక్రమించిన గ్రామస్తుడు

- సరిహద్దు నిర్ణయించడంలో రెవెన్యూ సిబ్బంది విఫలం
- మరలా సరిహద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల ఆక్రందన
- కలపకి కావాలి కాస్తున్న వన సంరక్షణ సమితి సభ్యులు
- రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండిపడ్డ గ్రామస్తులు
- ఉన్నతాధికారులతో చర్చించి న్యాయం చేస్తాం:ఎమ్మార్వో వీర్ సింగ్



మల్లాపూర్ మే15,ప్రజాజ్యోతి: పశువుల మేత కోసం గ్రామస్తులు పెంచుకున్న భూమిని ఆ గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకునేందుకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యక్షంగా సహాయం చేశారని ఆవేదనతో మల్లాపూర్ మండలం లోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన 300 మంది తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. గ్రామానికి చెందిన వన సంరక్షణ సమితి సభ్యులు 35 సంవత్సరాల నుండి కాపు కాస్తు చెట్లను మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

మొదటిపేజీ తరువాయి..
రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు కోరారు..అనంతరం పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ యస్మిన్ పాషా,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగం జయంతి, డిసిఏస్ఓ జితేందర్ రెడ్డి, డి ఎమ్ జితేందర్ ప్రసాద్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తూ,రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కోరారు..లారీల కొరత లేకుండా చూడాలని కోరుతూ లారీ ఓనర్ అసోసియేషన్ వారికీ, వేములవాడ పట్టణ పరిధిలోని వ్యాన్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.. అనంతరం జిల్లా పార బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తో మాట్లాడి ధాన్యం బస్తాలను త్వరగా దిగుమతి చేసుకోవాలని సూచించారు.. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే తనను సంప్రదించాలని పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం..



మొదటిపేజీ తరువాయి..
కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధించిన పురుగుమందులు అమ్మవద్దని సూచించారు. ఒకవేళ అమ్మితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డీలర్లు నడుచుకోవా లని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగిస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. మార్కెట్లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు రాకుండా వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమాచారం తెలిస్తే అధికారులకు తెలుపాలని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన బీటీ- 3 పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో నూ విక్రయించవద్దని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో 15 రోజులకు ఒకసారి తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. డీలర్లు ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, పీఓఎస్ మిషన్ల ద్వారానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రౌండ్ స్టాక్ ఎరువుల నిల్వలు, పీఓఎస్ మిషిన్ల లోని నిల్వలతో సమానంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉండాలని, తరచూ విత్తనాలు, ఎరువుల షాపుల్లో తనిఖీలు చేస్తూ ఆడిట్ నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు కష్టపడి వ్యవసాయం చేస్తుంటారని, వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని తెలిపారు. డీలర్లు లైసెన్సులను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని, షాపుల్లో కనిపించేలా వాటిని పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించకుండా విక్రయాలు సాగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ దివ్యభారతి, ఏడీఏలు రణధీర్, సునీత, అంజలి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధి గౌరిశెట్టి మహేందర్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.



# వైన్స్ షాప్‌లో బీర్లు టైట్.... మద్యం ప్రియుల ఫైట్

మొదటిపేజీ తరువాయి..
ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... ఈ లైట్ బీర్లను తాగడం ద్వారా మత్తు తక్కువ సమయం ఉంటుందని, ఆ తర్వాత మా పనులను మేము చేసుకోగలుగుతామని చెప్పారు. స్ట్రాంగ్ బీర్లు తాగడం ద్వారా కడుపులో మంట, తీవ్రమైన తలనొప్పి, వాంతులు వంటివి వస్తున్నాయని మందుబాబులు కుబులు చెందుతున్నారు.. వైన్స్ షాప్ లలో కల్తీ మద్యం, నాసిరకం బీర్లు అమ్ముతున్నారని, దీంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని జిల్లాలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, అందులో ఒక్కో బీర్ కు రూ. 200 నుంచి 300 వరకు వసూలు చేస్తున్నారని మండిపడుతున్నారు... వైన్ షాపుల్లో దొరక్కుండా కొన్ని బెల్టు షాపులలో బీర్లు దొరుకుతున్నాయని, అయితే బెల్టు షాపుల్లో అమ్మేవి ఒరిజినలా? నకిలీవా? అనేది అర్ధం కావడం లేదు...

**బ్రూవరీలకు 2వేల కోట్ల బకాయి కారణమా...?**

బీర్ల తయారీ తయారీ కేంద్రాల్లో నీటి కొరత ఉండటంతో బీర్ల ఉత్పత్తి చేయలేకపోతుండడం ఒక కారణం కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రూవరీలకు గతంలో ప్రతి 45 రోజులకు ఒకసారి బకాయిలు చెల్లిచేవారని , ప్రస్తుత ప్రభుత్వం సుమారు 2వేల కోట్ల రూపాయలు బకాయి ఉన్నందున బ్రూవరీ లు బీర్ల ని పంపిణీ చేయడం లేదని మరో వాదన వినిపిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో రోజుకు 20 లక్షల బీర్లు మద్యం పేరు తాగుతున్నారని డిమాండ్కు తగ్గ సప్లై అందించకపోవడం ద్వారా బీర్ల కొరత ఏర్పడుతుంది..రిజర్వాయర్లలో నీటి లభ్యత లేకపోవడంతో బీర్ల తయారీ కేంద్రాలపై ఆ ప్రభావం.. రోజుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరు డిస్టరీలు మూడు లక్షల బీర్లు తయారు చేసే సామర్థ్యం కలిగి ఉండగా కేవలం లక్ష బీరులు మాత్రమే తయారు చేస్తున్నట్లు సమాచారం.

**మూడో షిఫ్ తయారీకి క్లియరెన్స్ ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్రంలో మూడో షిఫ్ తయారీకి క్లియరెన్స్ కోసం బీర్ల తయారీ కంపెనీలు దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఫైల్ పై ఎలాంటి సంతకం చేయడంతో అదనపు బీర్ల తయారీ అనుమతి లేక ఉత్పత్తి ఆగిపోయిందని సమాచారం... కాగా ఎన్నికల నేపథ్యంలో ఈసీ బీర్ల అదనపు బీర్ల ఉత్పత్తి కోసం అనుమతి ఇవ్వలేదని ప్రభుత్వ అధికారులు తెలుపుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.. వైన్ షాపులకి ప్రతిరోజు ఇండెంట్ ఎంత ఇస్తే అన్ని బీర్లు కాటన్స్ వచ్చేవని ప్రస్తుతం కొత్త ఇండెంట్ తో సంబంధం లేకుండా షాపుకు రెండు నుండి ఐదు కాటన్ లు మాత్రమే వస్తున్నాయని, దీనితో వచ్చిన ఐదు పది నిమిషాల లో స్టాకు మొత్తం పూర్తిగా ఖాళీ అవుతుందని వాటికోసం మందుబాబులు షాపుల ముందు గొడవలకు దిగుతున్నారని వైన్ షాప్ నిర్వాహకులు తెలుపుతున్నారు..ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడి మద్యం ప్రియులు, మందుబాబులు ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి





వేములవాడ, మే 15, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించి పనులు సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలని సూచించారు. పిల్లల ఆట స్థలాలు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలని, రంగులు వేయించాలని ఆదేశించారు. వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సంఖ్యను పెంచి, పనులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. సూర్య నమస్కార్ వద్ద మొక్కలు, గ్రీనరీ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆద్వర్యంలో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు పలు సూచనలు చేశారు. ఇక్కడ టూరిజం సీఈ వెంకటరమణ, డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురుపై అత్యాచారం కేసులో నిందితునికి 25 సం. కఠిన కారాగార శిక్ష

**బాధిత మైనర్ బాలికకు రూ.3 లక్షల పరిహారం జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెల్లడి**

కరీంనగర్/కోరుట్ల, మే 15 (ప్రజా జ్యోతి ) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ఎల్లాల తుకారం అనే వ్యక్తి వ్యవసాయ చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతడు గతంలో మొదటి భార్యని చంపిన కేసులో నిందితుడు కాగా మరో పెళ్లి చేసుకోగా కూతురు జన్మించింది..
అయితే 14 అక్టోబర్ 2022 రోజున రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా కన్న కూతురుపై తుకారాం అత్యాచారం చేశాడు . ఎవరికైనా చెప్పితే భార్యతోపాటు తన కూతురను పెట్రోల్ పోసి చంపేస్తానని తుకారాం బెదిరించారు. భయభ్రాంతులకు గుర్రై 18 అక్టోబర్ 2022న తుకారాం మొదటి భార్య కుమారుడు మహేష్ కు చెప్పడంతో కోరుట్ల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు కేసును విచారించారు..15 మే 2024 నాడు పబ్లిక్ ప్రాసిక్యూటివ్, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి 25 సంవత్సరాల కఠిన కారగార శిక్ష తోపాటు రూపాయలు 10,000 జరిమాన, బాధిత బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు. ఈ కేసులో పీపీ మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్సైసతీష్ ,సీఎంఎస్ ఎస్సై రాజు నాయక్, కానిస్టేబుల్స్ కిరణ్, రాజులు కోర్టు కానిస్టేబుల్ నీల నాయక్ లు నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు..ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# మేత భూమి మింగేశారు







(మొదటిపేజీ తరువాయి)
పెట్టి మూగజీవుల మేత కోసం ఆపుకున్న భూమిని గ్రామస్థులకు తెలియకుండా అదే గ్రామానికి చెందిన ముత్యాల రాజలింగం 30-06-2021 రోజున అప్పుడు విధుల్లో ఉన్న రెవెన్యూ సిబ్బంది చాకచక్యంగా ప్రవర్తించి చుట్టుపక్కల ఉన్న 47,48,41 సర్వే నెంబర్లలో ఉన్న వ్యక్తులను సంప్రదించకుండానే భూమిని వారి పైన పట్టా చేయడం ఎంతవరకు సమంజసమని ఎమ్మార్వో తో వాగ్వాదానికి దిగారు. సదరు వ్యక్తి మూడు సంవత్సరాల తర్వాత ఆ భూమి నాదేనని చెట్లను నరికి భూమిని చదును చేయడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నట్లు వివరించారు. కాగా ఈ విషయమై సదరు వ్యక్తిపై చర్యలు చేపట్టి తమ గ్రామానికి చెందిన భూమిని తమకు అప్పజెప్పాలని 29-02-2024 రోజున తహసిల్దార్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎమ్మార్వో సంఘటనా స్థలాన్ని పరిశీలించకపోవడంపై మండిపడ్డారు. అటవి ప్రాంతానికి సంబంధించిన భూములను అన్యక్రాంతం చేయద్దని సదరు అధికారులే తెలిపినప్పటికీ తామే మమేకమై గ్రామ చివారులో ఉన్న గుట్ట ప్రాంతాన్ని ఆ వ్యక్తికి అప్పజెప్పడంపై పలు ప్రశ్నలకు తావిచ్చింది. గ్రామ శివారులో ఉన్న భూమిని ఆక్రమించేందుకు కొలతలు కొలిపించి సరిహద్దులను ఏర్పాటు చేసుకొని గ్రామంలో ఎవరూ లేని సమయంలో ముగ్గురు వ్యక్తులతో సంతకాలు చేయించుకుని వెళ్లడంపై అధికారుల పనితీరుపై ఎమ్మార్వో తో ప్రశ్నించగా ఉన్నతాధికారులతో మాట్లాడి గ్రామానికి చెందిన భూమి అయి ఉంటే గ్రామానికి అప్పజెప్పే విధంగా చర్యలు చేపడతామని చెప్పడంతో ఆందోళనకారులు సద్దుమణిగారు. కాగా ఐదు రోజుల క్రితం నరికిన కలపని అటవీశాఖ అధికారులు తీసుకువెళ్లడానికి సంఘటన స్థలానికి రావడంతో అటవి శాఖ అధికారులని గ్రామస్తులు అడ్డుకోగా అట్టి కలప గ్రామానికి చెందినది అని ఆ కలపను తీసుకుపోవడానికి అంగీకరించలేమని గ్రామస్తులు తెలపడంతో మీ గ్రామ సమస్య పూర్తయ్యేంత వరకు గ్రామస్తుల కలపకి కాపలా ఉండాలని లిఖితపూర్వకంగా రాయించుకుని అటవీ శాఖ అధికారులు వెళ్లారు. తామే సిబ్బంది గా పనిచేస్తున్న గ్రామస్తులు ఆ కలపకి సంబంధించిన కాపరి గురించి ఎమ్మార్వో తో ప్రశ్నించారు. ఏది ఏమైనా ఓ గ్రామానికి సంబంధించిన భూమి ఒకరిపై పట్టా చేసిన సిబ్బందిపై ఎలాంటి చర్యలు చేపడతారో, ఉన్నతాధికారి చర్యలు ఏ రకంగా ఉంటాయో వేచి చూడాల్సిందే.



## కెమెరాలపై ఫోటో, వీడియో గ్రాఫర్స్ కి వర్క్ షాప్ నిర్వహించిన కెనాన్ కంపెనీ ప్రతినిధులు

మెట్ పల్లి ప్రతినిధి మే15( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కి అదునాతన కెమెరాలపై అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. కెనన్ కంపెనీ ప్రతినిధులు. ప్రస్తుత ట్రేండింగ్ కు తగ్గట్టుగా కెమెరాలు వాడుతున్నవారు వాటిని ఎలా తీయాలి, ఫోటో & వీడియో కెమెరాల వర్క్ ఎలా ఉంటుంది అని వివరించారు. మోడల్ ద్వారా ఫోటోషూటింగ్ తీయించారు. ఈ సందర్బంగా కెమెరా క్లబ్ అధ్యక్షులు శ్రీపెరంబుధురి శ్రీధర్ మాట్లాడుతూ ట్రేండింగ్ కు తగ్గట్టుగా కస్టమర్ లకునచ్చే విధంగా ఫోటో లను ప్రతి ఒక్క ఫోటో , వీడియో గ్రాఫర్స్ అందివాలన్నారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు పూర్ణన్, వెంకటేష్, శరత్ సాగర్, కెమెరా క్లబ్ ఉపాధ్యక్షులు పిట్ల రాం ప్రసాద్,చిలివేరి మహేష్, రాజరాపు గంగరాజాం, గుజ్జేటి శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, బాలు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేర్ నర్సారెడ్డిని సన్మానించిన అందే మారుతి



మెట్ పల్లి ప్రతినిధి మే 15 ( ప్రజా జ్యోతి) : టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన షేర్ నర్సారెడ్డిని మెట్ పల్లి పట్టణంలో బుధవారం కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత వినియోగదారులు సహకరించాలి

### ఏడిఈ మనోహర్



మెట్ పల్లి ప్రతినిధి మే 15 ( ప్రజా జ్యోతి) : ఋతుపవనాలు ప్రవేశిస్తున్న దృష్ట్యా ముందస్తు విద్యుత్ ఫీడర్లు నిర్వహణలో భాగంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో వివిధ 33కెవి ఫీడర్లకు విద్యుత్ స ర ఫ రాలోఅ ంత ర యాలు ఉంటాయని మెట్ పల్లి ఏడిఈ మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా కొరకు మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ 33 కెవి లైన్ ల కింద పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించడానికి, వంగిన స్తంభాలు, వేలాడే లైన్లు సరిచేయడానికి, తెగిన స్టే వైరు సరిదిద్దడానికి ఈనెల 17న జగ్గసాగర్, వెల్లుల్ల సబ్ స్టేషన్లు, 18న కోనరావుపేట వేంపేట,చౌలమద్ది, మెట్ పల్లి టౌన్, 19న ఆత్మకూర్, 20న మేడిపల్లి పడమర, వెంకట్ రావుపేట,బండలింగాపూర్, మెట్ల చిట్టాపూర్, అమ్మక్కపేట, డబ్బా వాటర్ గ్రిడ్ సబ్ స్టేషన్ లకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నదన్నారు. వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం

- భక్తాంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం
- రామ నామ స్మరణతో మరుమోగిన ప్రాంగణం
- రాములోరి కళ్యాణానికి తరలివచ్చిన భక్తులు





జమ్మికుంట,మే15( ప్రజా జ్యోతి) : జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు...ఈ వేడుకల్లో భాగంగా విశ్వక్ సేన ఆరాదన,పుణ్యవచనం,రక్షా బంధనం,నవ కలుష స్థపనం,మహా హోమం తో ప్రారంభమై సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం అధ్యంతం వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.రాములోరి కళ్యాణానికి దాతలు పట్టు వస్త్రాలు,పూలు సమర్పించారు.అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.కళ్యాణ వేడుకతో గ్రామమంతా రామనామస్మరణతో మార్మోగింది.ప్రతీ ఏటా ఆలయ వార్షికోత్సవం నాడు సీతారాముల కళ్యాణం జరపడం ఆనందమని,ఈ వేడుక మనిషిలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కొదుమగుళ్ల శ్రీధరాచార్యులు,ఆలయ చైర్మన్ దుగ్గినాల రవీందర్,వైస్ చైర్మన్ తిరుపతిరావు,కోశాధికారి రాజు ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్ రావు,రాజేశ్వర్ రావు,రవీందర్ రావు,సంపత్ రావు,మహేందర్,వెంగల్ రావు,రంజిత్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### అధికారులతో మాట్లాడిన ప్రభుత్వ విప్
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి మే 15 ప్రజా జ్యోతి: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు...బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.. ఈ సందర్బంగా రైతులతో కలిసి కూర్చొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట, కథలాపూర్, మేడిపల్లి భీమారం, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండల పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు కోరారు..అనంతరం పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ యస్మిన్ పాషా,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగం జయంతి, డిసిఏస్ఓ జితేందర్ రెడ్డి, డి ఎమ్ జితేందర్ ప్రసాద్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తూ,రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కోరారు..లారీల కొరత లేకుండా చూడాలని కోరుతూ లారీ ఓనర్ అసోసియేషన్ వారికీ, వేములవాడ పట్టణ పరిధిలోని వ్యాన్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.. అనంతరం జిల్లా పార బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తో మాట్లాడి ధాన్యం బస్తాలను త్వరగా దిగుమతి చేసుకోవాలని సూచించారు.. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే తనను సంప్రదించాలని పేర్కొన్నారు.

# నిలిచిన ధాన్యం కొనుగోలు

### రోడ్డెక్కిన రైతన్నలు
### రోడ్డుపై పెద్ద ఎత్తున నిలిచిన వాహనాలు
### ప్రభుత్వ విప్ హామీ ఇవ్వడంతో
### ధర్నా విరమించిన రైతులు



కోనరావుపేట మే 15 (ప్రజాజ్యోతి): పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో ధాన్యం అంత వర్షానికి తడిసి మొలకెత్తుతున్నదని ఆగ్రహం చెందిన రైతన్నలు రోడ్డెక్కిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కొనుగోలు చేయడం లేదని, తమ ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, సుమారు గంట పాటు మల్కాపేట గ్రామానికి చెందిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఒకవైపు ఆకాల వర్షాలతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా సెంటర్లలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగడం లేదని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గ్రామ రైతులు హెచ్చరించారు. రోడ్డుపై ధర్నా నిర్వహించడంతో భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతులతో చరవాణి లో మాట్లాడి తొందరగానే కొనుగోలు ప్రక్రియను అంత కూడా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.

### మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి జయంతి సందర్బంగా

## పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

సుల్తానాబాద్ మే 15 (ప్రజా జ్యోతి) స్వర్గీయ మాజీ పెద్దపెల్లి ఎమ్మెల్యే గీత ముకుందా రెడ్డి జయంతి సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలోని ఎలిగేడు నారాయణ పల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు బుధవారం ఎలిగేడు బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు, గీట్ల అభిమానులు దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం సీట్ల పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందంటే అది ముకుంద రెడ్డి హాయంలోనే జరిగిందని ఆయన లేని లోటు స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మడ్లపల్లి భారతి అంజయ్య బాసంపల్లి కొండయ్య ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ గుడుగుల మహేందర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు మామిడాల రమేష్ చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి కవ్వంపల్లి నారాయణ తాటిపల్లి సతీష్ బాబు కాంగ్రెస్ నాయకులు అమ్ముల శ్రీనివాస్ యాదవ్ కవ్వంపల్లి కొండయ్య బుర్ర శ్రీనివాస్ న్యాతరి సంపత్ కంకణాల రాజిరెడ్డి మండల యూత్ నాయకులు కప్పల ప్రవీణ్ గీట్ల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఖో ఖోలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి నిని అభినందించిన టి జి పి ఏ రాష్ట ఉపాధ్యక్షులు దార మధు



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 15: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్ కూతురు సాత్విక కరీంనగర్ లోని సెంట్రల్ మనేర్ హై స్కూల్ సిబిఎస్ లో 8వ తరగతి చదువుతూ ఇటీవల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 19 డిస్ట్రిక్ లెవెల్ ఖో ఖో లో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాపర్ గా నిలిచినది.ఈ సందర్భంగా మంగళవారం సాయత్రం సాత్విక ఇంటికి వెళ్ళి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది.అనంతరం టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు చదువులతో పాటు క్రీడారంగంలో పోటీపడి గెలుపొందాలని సూచించారు, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి ఛైర్మన్ మరియు టి జి పి ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంచు మల్లేశ్,పేరెంట్ అవుల రమేష్ లు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



ఇల్లంతకుంట మే 15 (ప్రజాజ్యోతి) మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై ఎల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ క్రీడా పోటీలలో పాల్గొనడానికి ఈ నెల 18వ తేదీ వరకు తమ జట్ల పేర్లను పోలీస్ స్టేషన్ లో, కే. శ్రీనివాసరావు 8712537607, కే. లక్ష్మీనారాయణ 9493005749, వి .శ్రీకాంత్ 90104 67848 అనే నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం ఉంటుందని అన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ మే 15 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజ పల్లె గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవానికి బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిష్టంగా ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మడ్డి రాయమల్లు గౌడ్ , గుడాల ప్రసాద్ గౌడ్, దొంతగోని ధర్మయ్య గౌడ్, మడ్డి రాజేశం గౌడ్, గుడాల సుదీర్ గౌడ్,గుడాల నాగరాజు గౌడ్, గుడాల ఆంజనేయులు గౌడ్,తాళ్లపెల్లి సంపత్ గౌడ్ , మడ్డి సంపత్ గౌడ్,మడ్డి సాయికిషోర్ గౌడ్, దొంతగోని హరీష్ గౌడ్, గుడాల సాయికిరణ్ గౌడ్, మడ్డి అరవింద్ గౌడ్, గుడాల కిరణ్ గౌడ్ తోపాటు గౌడ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు

## అంతరించిపోతున్న నాటకాలకు జీవనం పోస్తున్న చిరుతల రామాయణ నాటక ప్రదర్శన



మల్యాల, మే 15 (ప్రజాజ్యోతి) : అంతరించిపోతున్న నాటకకలను ప్రజలలో మళ్లీ గుర్తు చేసే విధంగా మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ నాటక మండలి వారిచే శ్రీ చిరుతల రామాయణం మూడు రోజుల నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.గ్రామస్తులే కాక మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాటక ప్రదర్శనలు చూడడానికి వచ్చి ఎంతో భక్తితో తిలకిస్తున్నారు 13వ తేదీ సోమవారం ప్రారంభమైన సీతారాముల కళ్యాణం అరణ్యావాసం పాదుక పట్టాభిషేకం సీతా అపహరణ వాలివద శ్రీ సీతారాముల పట్టాభిషేకంతో నాటక ప్రదర్శన 16వ తేదీ గురువారం ముగియనుంది.నేటి ఆధునిక టెక్నాలజీ యుగంలో ప్రాచీన నాటక కళ తో రంగస్థలంపై తమ నటనతో ప్రేక్షకుల మెప్పు పొందుతున్న కళాకారులను అభినందిస్తున్నారు.

# ఇల్లందకుంట ఐ జె యు ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జక్కే బాలరాజు
- ప్రధాన కార్యదర్శిగా ఇంగిలే ప్రభాకర్



జమ్మికుంట, మే 15( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలో ఐ జె యు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..కరీంనగర్ జిల్లా కన్వీనర్ నగునూరి శేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఇల్లందకుంట ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా జక్కే బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇంగిలే ప్రభాకర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఇల్లందకుంట మండల కేంద్రం లో నిర్వహించిన ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట ఐ జె యు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి దూలం అంజి, ఈసీ మెంబెర్స్ ఎండీ నసీరుద్దీన్, రావుల రాజేశం పర్యవేక్షణ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కే బాలరాజు గౌడ్ (సాక్షి ) ప్రధాన కార్యదర్శి గా ఇంగిలే ప్రభాకర్ (మనం )ఉపాధ్యక్షుడు గా మడిపల్లి రమేష్ (ప్రజాపక్షం )సంయుక్త కార్యదర్శి లకిడే అనిల్ ( ప్రజా దర్బార్)కోశాధికారి వడ్డూరి భాస్కర్( ఆంధ్రప్రభ )ముఖ్య సలహదారుగా పైడిపల్లి భీమన్న(ఆంధ్రజ్యోతి) రావుల రాజేశం (మన తెలంగాణ) మూడెత్తుల శివ కుమార్ (సూర్య) కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ సమన్వయంతో పని చేస్తూ ఇల్లందకుంట మండల పరిధిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తమ వార్తాపత్రికల్లో ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ వారి సమస్యలను తీర్చే దిశగా పనిచేయాలని అందరూ ఐక్యమత్యంతో పనిచేసి ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు .. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకి శాలువాతో సత్కరించి వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు...నూతన అధ్యక్షు డు బాలరాజు మాట్లాడుతూ తన పై నమ్మకం తో ఏక గ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలి పారు. అందరికి అందుబాటులో ఉంటు ప్రెస్ క్లబ్ స భ్యుల అభివృద్ధికి దోహదపడతానని,తోటి విలేకరుల సమస్యలు ఉంటే పరిష్కరించే విధంగా పనిచేస్తూ, మండల పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వార్తల ద్వారా,కథనాల ద్వారా సంబంధిత అధికారులకు చేరవేసి వాటికి శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు.

# ఘనంగా సింగారం దర్షావలీ ఉర్సు ఉత్సవాలు

**గంధం అందుకునేందుకు ఎగబడ్డ భక్తులు..**
**పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్**

ఎల్లారెడ్డిపేట మే 15 ప్రజా జ్యోతి ప్రజా జ్యోతి – ఎల్లారెడ్డిపేట కులమతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలోని గుట్టపై వెలిసిన దర్షావలీ దర్గ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధోత్సవం ను బుధవారం సంప్రదాయ బద్ధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తమ ఇంటి నుంచి నిర్వాహాకులు షేక్ అజీజ్ భాయి అత్యంత పవిత్రంగా పక్కీర్ల ఖవ్వాలీ, మేళతాళాలతో తీసుకొచ్చిన గంధాన్ని ఎల్లారెడ్డిపేట ,నారాయణపూర్, సింగారం గ్రామంలోని ప్రధాన వీధులగుండా దర్షావలీ దర్గా వరకు పోలీసు బందోబస్తుతో ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. అనంతరం గుట్ట పైకి ఎక్కి దర్గా సమాధిపై పూలతో సత్కరించి ప్రత్యేక ప్రార్ధన చేశారు, ఈ ప్రాంత అభివృద్ధికి కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలని ప్రార్ధనలు చేశారు, గంధాన్ని.. ముస్లిం మతపెద్దలు, ముజావర్ల సమక్షంలో గంధంలో కలిపి పూజలు నిర్వహించారు ఈ గంధాన్ని అందుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. గంధోత్సవంలో తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం షేక్ అజిత్ ధన సొంత ఖర్చులతో ఉరుసు ఉత్సవాలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు, ఈ ఉరుసు ఉత్సవాలకు దేశంలోనే పలు రాష్ట్రాల నుండి వేలాదిమంది తరలివచ్చి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు, అనంతరం రెండు రోజులుగా దర్గాహోగా వేలాది మందికి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని షేక్ అజిత్ తన సొంత ఖర్చులతో నిర్వహించారు,



# పెళ్లిరోజు సందర్భంగా వికలాంగులకు అన్నదానం

**కార్యక్రమం నిర్వహించిన చిలుమోజు కనకరత్నమాల వీరాచార్యులు**



సుల్తానాబాద్ మే 15 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చిలుమోజు కనుక రత్నమాల వీరాచార్యులు పెళ్లి రోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని వికలాంగుల పునరవస కేంద్రంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వీరాచార్యులు మాట్లాడుతూ పుట్టినరోజులకు పెళ్లిరోజులకు డబ్బులు వృధా ఖర్చు చేయకుండా ఇలాంటి వికలాంగులకు ఒక పూట అన్నం సాయం చేస్తే చాలా పుణ్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమాల అరుణ బాపూరావు దాసోహం వెంకటేశ్వర్లు రాజు చిలుమోజు చంద్రసేన చారి గోలి శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ బల్మూరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కసుభోజల వెంకన్న



జమ్మికుంట, మే15(ప్రజా జ్యోతి): ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని జమ్మి కుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు బోజుల వెంకన్న బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్ట ర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు..జమ్మికుంట పట్టణ లోని 30 వార్డు లలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్సీ వెంకట్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కి మేమొంటో ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్

**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100%**

జమ్మికుంట, మే15( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గత నెలలో ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్లో వరుసగా రెండవ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిగడప సత్యానారాయణచారి కి శాలువా కప్పి, మేమొంటో ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మునిగడప సత్యనారాయణ చారి మాట్లాడుతూ సరైన ప్రణాళిక ప్రకారం బోధించిన ఉపాధ్యాయులకు, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అయన అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంశోద్దిన్, శ్రీదర్, సంధ్య, భాగ్య, అమీన్, రవి, తిరుపతి రెడ్డి, అజీమ్ తిరుపతి మొదలగు వారు పాల్గొన్నారు.



## మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ ని ప్రశంసించిన జిల్లా కలెక్టర్

**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత**

జమ్మికుంట, మే15( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గత నెలలో ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో హుజురాబాద్ పట్టణంలోని మైనారిటీ పాఠశాల లో 2024 సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ కాంశెట్టి కుమారస్వామి కి శాలువా కప్పి, మేమొంటో ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంశెట్టి కుమారస్వామి మాట్లాడుతూ గడి చిన మూడు సంవత్సరాలుగా మైనార్టీ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధిస్తున్నామని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అయన అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులుకు ధన్యవాదాలు తెలిపారు.

